### సాయి నగర్ శాఖల కార్యదర్శులు సహాయ కార్యదర్శులు

# పార్టీ నాయకుల సమావేశం..




**ప్రజావినికిడి,(నాగోల్):** భారత కమ్యూనిస్టు పార్టీనాగోల్ డివిజన్ సాయి నగర్ శాఖల కార్యదర్శులు సహాయ కార్యదర్శులు పార్టీ నాయకుల సమావేశం సాయి నగర్ పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది ఈ సమావేశా అనంతరం రేపు జరగబోయే మహా ధర్నా సంబంధించిన పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కే చందు పైమీద గార్లు పాల్గొని మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను, వనరులను కార్పోరేట్లకు కట్టబెట్ట జూసే "ఆపరేషన్ కగార్"ను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి, మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు బిజెపి అధికారంలోకి వచ్చినాక ప్రజా సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెట్టాలని చూస్తుందని వారన్నారు అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను దోచి దోపిడిదారులకు అప్పజెప్పాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని అందుకే వారికి వారి దోపిడీకి అడ్డుగా ఉన్న మావోయిస్టులను మట్టుపెట్టాలని చూస్తున్నదని వారన్నారు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటదని వారన్నారు  శాంతి చర్చల కమిటి ఆధ్వర్యంలో రేపు అనగా జూన్ 17వ తేదీన, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం  వరకు హైదరాబాద్ ఇందిపార్కువద్దగల ధర్నాచౌక్‌లో మహాధర్నా జరుగుతుందనీ ఈ మహాధర్నాలో  పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది కావున పార్టీ సభ్యులు నాయకులు కార్యకర్తలు రేపు ఉదయం 9 గంటలకు  సమయానికి  రాగలరని విజ్ఞప్తి